ఊరెళ్తే జర భద్రం

విజయ్ శ్రీనివాస్
ఏసీపీ, ఆసిఫ్‌నగర్

మెహిదీపట్నం, జనవరి 12: సంక్రాంతి పండుగకు ఊరెళ్తున్నారా జర భద్రం అని ఆసిఫ్‌నగర్ ఏసీపీ విజయ్ శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. ఆదివారం సాయంత్రం ఆసిఫ్‌నగర్ కార్యాలయంలో ఏసీపీ విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పండుగల సమయంలో దొంగల బెడద ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. బస్తీ, కాలనీ సంక్షేమ సంఘాలు, పోలీసులకు సమాచారం ఇస్తే భద్రత ఉంటుందన్నారు. అదే విధంగా కాలనీలలో స్వచ్ఛందంగా కమిటీలను వేసుకోవాలని, సీసీ కెమెరాలను పరిశీలించుకోవాలని పేర్కొన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీసులకు ఫిర్యాదులు చేయాలని వివరించారు.

గోవును రాష్ట్ర మాతగా ప్రకటించాలి

గో మాతను రాష్ట్ర మాతగా ప్రకటించాలని అబిడ్స్ ఇస్కాన్ ఆలయం వద్ద సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. తెలంగాణ బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్‌రావు నేతృత్వంలో జరిగిన ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో భక్తులు విచ్చేసి సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంజయ్‌కుమార్, రాఘవకుమార్, సురేందర్ సురాన, మనోజ్ మొగలగిద్ది, రామేశ్వర్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

– అబిడ్స్, జనవరి 12

సత్కారం

బీహార్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు దిలీప్ జైస్వాల్, బీహార్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి, పాట్నా ఎమ్మెల్యే పవన్ జైస్వాల్‌లను జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్ కలిసి సత్కరించారు.

– అబిడ్స్, జనవరి 12

పతంగుల పంపిణీ

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆసిఫ్‌నగర్ గాంధీ విగ్రహం వద్ద విద్యార్థులకు బస్తీ నాయకుడు కె. రవితేజ పతంగులను పంపిణీ చేశారు. నాయకులు నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

– అబిడ్స్, జనవరి 12

సంక్రాంతికి ఊర్లకు మళ్లిన ప్రజలు..

ప్రయాణికుల రద్దీతో కిట కిట లాడుతున్న మహాత్మా గాంధీ బస్‌స్టేషన్

- ప్రయాణికుల రద్దీతో ఎంజీబీఎస్ కిటకిట
- ఏర్పాట్లను పరిశీలించిన ఆర్ఎం శ్రీలత

సుల్తాన్‌బజార్, జనవరి 12 : సంక్రాంతి నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ మహా త్మా గాంధీ బస్ స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీతో కిట కిటలాడుతుంది. ఈ యేడాది సంక్రాంతికి 6,432 ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చి నట్లు టీఎస్ఆర్టీసీ రంగారెడ్డి రీజియన్ రీజనల్ మేనేజర్ శ్రీలత పేర్కొన్నారు. రద్దీ కారణంగా ఈ నెల 11 నుంచి 14వ తేది వరకు జేబీఎస్, ఉప్పల్, ఎల్‌బీ నగర్, కేపీహెచ్‌బీ, సీబీఎస్, దిల్‌సుఖ్‌నగర్, ఆరాంఘర్ పాయింట్ల నుంచి బస్సులను నడుపుతున్నట్లు ఆమె వివరించారు. ఈ సందర్భంగా ఆమె ఎంజీబీఎస్‌లో పర్యటించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుం డా చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు ఈస్ట్‌జో న్ డీసీపీ డాక్టర్ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నర్సయ్యలు ఎంజీబీఎస్‌లో రంగారెడ్డి రీజినల్ ఆర్ఎం శ్రీలతతో కలిసి పర్యవేక్షించారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా హెల్ప్‌డెస్క్‌ల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శనివారం ఒక్కరోజే 500కు పైగా సర్వీసులను నడిపినట్లు శ్రీలత తెలిపారు.

ఆకట్టుకున్న శుభాకాంక్షలు..

సంక్రాంతికి తమ తమ ఊర్లకు వెళ్లేందుకు ఎంజీబీఎస్‌కు చేరుకున్న ప్రయాణికులకు టీజీఎస్ఆర్‌టీసీ రంగారెడ్డి రీజియన్ రీజనల్ ఆధ్వర్యంలో ఎంజీబీఎస్ ఆవరణలోని రంగు రంగుల పూలతో రాసిన సంక్రాంతి శుభాకాంక్షలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి.

సంక్రాంతిని ప్రశాంతంగా జరుపుకోవాలి..

సంక్రాంతి సందర్భంగా నగరంలో నివసించే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈస్ట్‌జోన్ డీసీపీ డాక్టర్ బాలస్వామి సూచించారు. ఈ మేరకు ఆయన ఈస్ట్‌జోన్ అదనపు డీసీపీ నర్సయ్య, ఆర్‌టీసీ రంగారెడ్డి రీజినల్ మేనేజర్ శ్రీలతతో కలిసి ఎంజీబీఎస్‌లోని అన్ని ప్లాట్ ఫాంలను సందర్శించి ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా తీసుకున్న చర్యలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ నేపథ్యంలో పతం గులు ఎగుర వేసే క్రమంలో చైనా మాంజాను ఉపయోగించరాదని స్పష్టం చేశారు.

ఎంజీబీఎస్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న
ఆర్ఎం శ్రీలత, ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నర్సయ్య

గోపాల్‌రావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏకే ట్రస్ట్ భవన్ నింబోలిఅడ్డా సభ్యులు

ఎస్.గోపాల్‌రావు సంస్మరణ సభ

కాచిగూడ,జనవరి 12: మాజీ కార్పొరేటర్,1969 తెలంగాణ విద్యార్థి జేఏసీ కన్వీనర్, తెలంగాణ ఆరేకటిక సంఘం అధ్యక్షుడు ఎస్.గోపాల్‌రావు సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని డిప్యూటీ మాజీ మేయర్ సుభాష్‌చందర్‌జీ అన్నారు.ఏకే ట్రస్ట్ భవన్ నింబోలిఅడ్డా ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఏకే భవన్‌లో ఎస్.గోపాల్‌రావు సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్‌రావు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏకే ట్రస్ట్ భవన్ చైర్మన్ ఎస్.కుషాల్, ప్రధాన కార్యదర్శి హెచ్.రమేశ్‌కుమార్, కోశాధికారి కె.సూర్యప్రకాశ్, ఉపాధ్యక్షుడు జ్ఞానేందర్‌రాజు, హరినారయణ్, రఘునాథ్, విశ్రాంత అడిషనల్ ఎస్పీ హిరామంజీ, సి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ సెంటర్ ప్రారంభానికి రావాలని ఆహ్వానం

నాంపల్లి ఎగ్జిబిషన్ మై దానంలో కొనసాగుతున్న అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో భాగంగా ఈ నెల 17వ తేదీన హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నట్లు కన్వీనర్ డాక్టర్ సంజీవ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహను కలిసి ఆహ్వానించారు. యశోద దవాఖాన మెడికల్ డైరెక్టర్ డాక్టర్ లింగయ్య, ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు డాక్టర్ వంశీ తిలక్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకట ప్రసాద్‌రెడ్డి ఉన్నారు.

– అబిడ్స్, జనవరి 12

గంగపుత్ర సంఘం క్యాలెండర్

తెలంగాణ గంగపుత్ర సంఘం నూతన క్యాలెండర్-2025ను తెలంగాణ మత్స్య కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు దీటి మల్లయ్య, కార్యవర్గ సభ్యులు గడప దేవేందర్, ఏకే స్వరూప, టంగుటూరి రాజేశ్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

–అబిడ్స్, జనవరి 12

బీఎంఎస్ యూనియన్..

ఉస్మానియా దవాఖానలో బీఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలని ఆదివారం ఘనంగా నిర్వహించా రు. దవాఖాన ఫస్ట్ ఆర్ ఎంవో డాక్టర్ జయక్రిష్ణ, బీజేపీ మీడియా కోఆర్డినేటర్ శశిధర్ పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం బీఎంఎస్ యూనియన్ నూతన సంవత్సర 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. బీఎంఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శంకర్, డాక్టర్ రాంసింగ్, ఆర్ఎంవో డాక్టర్ రఫీ పాషా, సేవా భారతి మిలిందజీ, మంగమ్మ, బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లపల్లి అనిల్‌కుమార్, నాయకులు కృష్ణ, మహేశ్, శివ, చారి పాల్గొన్నారు.

– సుల్తాన్‌బజార్, జనవరి 12

అన్నమరాజుకు సుమాల్య పురస్కారం ప్రదానం

తెలుగు వెలుగు జాతీయ సాహితి వేదిక, కాళోజీ బుక్ ఆఫ్ తెలుగు రికార్డ్స్ వేదిక ఆధ్వర్యంలో జాతీయ పురస్కార ప్రదానోత్సవం చెన్నై లో జరిగింది. సాహితి సేవా రంగంలో విశిష్ట సేవలను అందించిన డాక్టర్ అన్నమరాజు సుమాల్యకు తెలుగు నంది పురస్కారంతో పాటు కాళోజీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ బంగారు పతకం, ప్రశంసా పత్రాన్ని సమాచార, పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు కన్నెకంటి వెంకటరమణ, చిత్ర కళాకారుడు డాక్టర్ మండలి లక్ష్మణబాబు, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంఘ సభ్యులు డాక్టర్ పొడిచెట్టి విష్ణు వర్ధన్ బంగారు పతకం, ప్రశంసా పత్రాన్ని ఆదివారం ప్రదానం చేశారు.

– కాచిగూడ, జనవరి 12

వాటర్ కలర్ పెయింటింగ్ పోటీలు

నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో కొనసాగుతున్న నుమాయిష్‌లో ఆర్టిసన్స్ సబ్ కమిటీ ఆధ్వర్యంలో వాటర్ కలర్ పెయింటింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చారు. వారికి కన్వీనర్ అస్ఫియా బహుమతులను ప్రదానం చేశారు.

– అబిడ్స్, జనవరి 12

నుమాయిష్‌లో సండే సందడి

నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో కొనసాగుతున్న నుమాయిష్‌కు ఆదివారం సందర్శకులు పోటెత్తారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఆదివారం నలుమూలల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. సందర్శకుల రద్దీ పెరగడంతో ఎగ్జిబిషన్ మైదానం కిక్కిరిసి పోయింది. నుమాయిష్ సందర్శనకు వచ్చే సందర్శకుల కోసం భారీ భద్రతా చర్యలను చేపట్టారు. – అబిడ్స్

కులవృత్తులకు ప్రోత్సాహం అందించాం

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, జనవరి 12: గత బీఆర్ఎస్ ప్రభుత్వం గంగపుత్రులతో పాటు కుల వృత్తులకు ఎంతో ప్రోత్సాహం అందించిందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కులవృత్తులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. గాంధీనగర్ డివిజన్ అరుంధతినగర్ గంగపు సంఘం 14 వార్షికోత్సవం సందర్భంగా సంఘం అధ్యక్షుడు కైరంకొండ నర్సింగ్ ఆధ్వర్యంలో ఆదివారం క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంగపుత్రులు అన్ని రంగాల్లో రాణిచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, గౌరవ అధ్యక్షుడు నాగుల ప్రకాశ్ బెస్త, కార్యనిర్వాహణ అధ్యక్షుడు పూసరాజు బెస్త, ప్రధాన కార్యదర్శి దేవయ్య, వంశీకృష్ణ, కాశమేనిన నవీన్, సలహాదారులు కొమ్ము సంగయ్య, సురేశ్, నవీన్, పెంటం చందు, కొమ్ము నవీన్, కొమ్ము ప్రవీణ్, బిజ్జి ధనుంజయ్ పాల్గొన్నారు.

స్వామివివేకానంద జయంతి వేడుకలు

గంగానగర్‌లో నివాళులర్పించిన కార్పొరేటర్ లావణ్యగౌడ్

స్వామి వివేకానంద విగ్రహం వద్ద
నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేత బి.వెంకటరెడ్డి

అంబర్‌పేట, జనవరి 12 : స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఆదివారం అంబర్‌పేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించా రు. గోల్నాక డీమార్ట్ ఎదురుగా గల వివేకానంద విగ్రహానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బి.వెంకటరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఓల్డ్ రామాలయం వద్ద గల వివేకానంద స్వామి విగ్రహానికి నల్లకుంట వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పి.ఎన్.చారి, బద్రియాదవ్, సుదర్శన్ నివాళులర్పించారు.

కార్వాన్ : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని కార్వాన్ నియోజకవర్గంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గుడిమల్కాపూర్ డివిజన్ శివ్‌బాగ్ చౌరస్తాలో స్వామి వివేకానంద విగ్రహం వద్ద స్వామి వివేకానంద సేవా సమితి చైర్మన్ బంగారి ప్రకాశ్ అధ్వర్యంలో వివేకానందుడి జయంతిని నిర్వహించారు. కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ఠాకూర్ అమర్‌సింగ్, బంగారి ప్రకాశ్ పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి, అన్నదానం నిర్వహించారు.

అదేవిధంగా కార్వాన్‌లోని సరస్వతి శిశు మందిర్‌లో వేడుకలను నిర్వహించారు. మొదట కార్వాన్‌లోని పుర వీధులలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్మీ కెప్టెన్ త్రిపాఠి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విశ్వేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సుల్తాన్‌బజార్ : గుడిమల్కాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు దేవర వంశీ అధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. భోజగుట్టలోని స్వామి వివేకానంద నగర్‌లోని వివేకానందుడి విగ్రహానికి బీజేపీ నాయకులు దేవర వంశీ, గంగాధర్, అశోక్ యాదవ్ తదితరులు నివాళులర్పించారు.

స్వామి వివేకానంద జయంతిని పుర స్కరించుకొని కోఠిలోని యంగ్ మెన్స్ ఇంప్రూవ్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖాన లోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వైఎంఈఎస్ సభ్యులు డాక్టర్ విశ్వనాథ్ గోగ్టే, డాక్టర్ సింధు జోషి, డాక్టర్ కార్తీక్ జాదవ్, డాక్టర్ సుభాష్, డాక్టర్ ఆదిత్య, డాక్టర్ సురేందర్, డాక్టర్ స్వాతి, సేవా భారతి సభ్యులు మిలింద్ భేడితో పాటు ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శివ్‌బాగ్ చౌరస్తాలో స్వామి వివేకానంద విగ్రహం వద్ద
అన్నదానం పాల్గొన్న ఠాకూర్ అమర్‌సింగ్ తదితరులు

పూసలబస్తీలో వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి
నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్

అబిడ్స్ : మంగళ్‌హాట్ డివిజన్ పూసలబస్తీలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ డీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్ వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు ఎం.సత్యనారాయణ, ఎం.నటరాజ్, ఎం.శ్రీధర్, కె. సందీప్, ఎం.వేణుగోపాల్, ఎం.నరేష్, సి.రాజు, ఆలయ కమిటీ చైర్మన్ కె రమేశ్, వైస్ చైర్మన్ ఎ.శేఖర్, నాయకులు నరేష్‌సింగ్, శశిరాజ్‌సింగ్, రాజన్‌సింగ్, రాబర్ట్, ధర్మేష్ సింగ్, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

గోల్నాక : అంబర్‌పేట గోల్నాక డివిజన్ గంగానగర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద జయంతి వేడుకలకు స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ హాజరై.. వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వామి వివేకానందుడి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గుడిమల్కాపూర్‌లో ర్యాలీనిర్వహిస్తున్న విద్యార్థులు

నోటుపుస్తకాలు పంపిణీచేస్తున్న మాజీ మంత్రి క్రిష్ణయాదవ్

మెహిదీపట్నం : గుడిమల్కాపూర్‌లో వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న
ఇన్‌చార్జి ఠాకూర్ అమర్‌సింగ్, మాజీ కార్పొరేటర్‌బంగారి ప్రకాశ్ తదితరులు



లంగర్‌హౌస్‌లో వివేకానంద విగ్రహానికి నివాళులర్పించిన బస్తీనాయకులు

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ప్రజా సమస్యలు పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్‌హుస్సేన్ అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని మెహిదీపట్నం, ఆసిఫ్‌నగర్, మల్లేపల్లి డివిజన్‌ల ప్రాంతాల ప్రజలు ఎమ్మెల్యేను కలిసి పలు సమస్యలను విన్నవించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అధికారులతో మాట్లాడి అభివృద్ధి పనులను చేపడతామని పేర్కొన్నారు.

– మెహిదీపట్నం, జనవరి 12

సత్యనారాయణనగర్‌లో ఎమ్మెల్యే పర్యటన

కార్వాన్ నియోజకవర్గం, గుడిమల్కాపూర్ డివిజన్‌లోని సత్యనారాయణ నగర్ కాలనీలో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. స్థానికులు విజయ్ సింగ్, రాజు చారి, రాజు చారి, యాది రెడ్డి, యాదయ్య, లక్ష్మణ్, సత్యనారాయణ, శ్రీనివాస్, చందు తదితరులు ఉన్నారు.

– కార్వాన్, జనవరి12

అనారోగ్యంతో ఇద్దరు మృతి..

కాచిగూడ, జనవరి 12: రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(55)శంషాబాద్ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాం-2 చివర్లో అనారోగ్యంగా ఉంటూ శనివారం రాత్రి మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుని ఒంటిపై ఆకుపచ్చ రంగు చొక్క, కాకి రంగు ప్యాంట్ ధరించి, ఎత్తు 5.4 ఉన్నట్లు పేర్కొన్నారు. కేసును కాచిగూడ రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఫుట్‌పాత్‌పై వృద్ధుడు..

అనారోగ్యంతో ఫుట్‌పాత్‌పై వృద్ధుడు మృతి చెందాడు. కాచిగూడ అడ్మిన్ ఎస్సై డి.సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధుడు(60) కాచిగూడ ఆర్టీసీ బస్ టర్మినల్ ఫుట్‌పాత్‌పై ఆదివారం అనారోగ్యంతో మృతి చెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు.మృతుని ఒంటిపై బూడిద రంగు చొక్క, నషం రంగు ప్యాంట్ ధరించి ఎత్తు 5.3 ఉన్నట్లు తెలిపారు. కేసు సమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అడ్మిన్ ఎస్సై తెలిపారు.